


keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

సోమవారం, 07 నవంబర్ 2022 పేజీలు : 08









## 'చాంబర్' పీఠంపై

# చిన్ని కృష్ణారావు

- ప్రధాన కార్యదర్శిగా మెంతుల శ్రీశైలం
- ఉపాధ్యక్షుడిగా జీవై నరేశ్, సహాయ కార్యదర్శిగా మన్నెం కృష్ణయ్య
- జనరల్ ఎన్నికలను తలపించిన చాంబర్ ఎన్నికలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఆదివారం ఖమ్మంలో జరిగిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు ఆద్యంతం జనరల్ ఎన్నికలను తలపించాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే అత్యంత ప్రతిష్టాత్మకమై చరిత్ర కలిగిన ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా చిన్ని కృష్ణారావు మరో సారి ఘనవిజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షునిగా జీవై నరేశ్ సంచలన విజయం సాధించగా, సహాయ కార్యదర్శిగా మన్నెం కృష్ణయ్య తన ప్రత్యర్ధిపై విజయదుందుబి మోగించారు. సూపర్ సండేగా ఒక వైపు దేశం యావత్తూ భారత్, జింబాబ్వే క్రికెట్ మ్యాచ్‌పై ఆసక్తి చూపించగా, రాష్ట్రం యావత్తూ మునుగోడు ఉప ఎన్నిక ఫలితాలపై ఆసక్తి కనబరిస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ప్రతిష్టాత్మకంగా జరిగిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల ఫలితాలను ఆసక్తిగా గమనించడం కొసమెరుపు. పోటీలో ఉన్న అభ్యర్ధులు నువ్వా, నేనా అన్నట్టుగా సాగిన పోరులో ఎట్టకేలకు చాంబర్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పోలీసులు మొహరించి ఎక్కడా అలజడికి తావులేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తిచేయించారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. వర్తక సంఘం ప్రధానశాఖ తోపాటు దిగుమతి, మిర్చిశాఖ, కలప, సామిల్ శాఖకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికల ప్రధాన అధికా రిగా పీబీ శ్రీరాములు, మరో 30 మంది న్యాయవాదులు ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు.



వర్తక సంఘంలో మొత్తం 1,214 ఓట్లు ఉండగా, 1,167 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు.

**జనరల్ ఎన్నికలను తలపించిన చాంబర్ ఎన్నికలు**

వర్తక సంఘం ఫలితాలపై నగర ప్రజలు ఆసక్తి కనపరిచారు. ఎన్నికల అధికారి పీబీ శ్రీరాములు ఆధ్వర్యంలో సాయంత్రం ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా మరోసారి చిన్ని కృష్ణారావు తన సమీప ప్రత్యర్ధి పై ఘనవిజయం సాధించారు. సమీప ప్రత్యర్ధి కొదుమూరి మధుసూదన్‌పై 214 ఓట్లతో విజయదుందుబి మోగించారు. అధ్యక్ష రేసులో ఉన్న కొదుమూరి మధుసూదన్‌కు 440ఓట్లు రాగా, తాజా మాజీ అధ్యక్షులు చిన్ని కృష్ణారావుకు 654ఓట్లు పోలయ్యాయి. వీరితో పాటు అధ్యక్షపోటీలో ఉన్న మరో అభ్యర్ధి కొప్పుల కోటేశ్వరరావు 63ఓట్లు పోలయ్యాయి. మొత్తం మీద జనరల్ ఎన్నికలను తలపించిన ఈ ఎన్నికల్లో తాజా మాజీ



అధ్యక్షులు చిన్ని కృష్ణారావు అధ్యక్షునిగా గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా మెంతుల శ్రీశైలం తన సమీప ప్రత్యర్ధి గొడవర్తి శ్రీనివాసరావుపై 195 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మెంతుల శ్రీశైలానికి 644 ఓట్లు రాగా, గుడవర్తికి 449, మరో అభ్యర్ధి రమేష్కు 59 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇక ఉపాధ్యక్ష స్థానానికి జరిగిన పోటీలో నరేశ్‌కు భారీ మెజారిటీతో గెలుపొందారు. జీవై నరేష్ తన సమీప ప్రత్యర్ధి పత్తిపాక రమేష్‌పై 333 ఓట్ల భారీ ఆధిక్యత సాధించడం గమనార్హం. సహాయ కార్యదర్శిగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన మన్నెం కృష్ణయ్య తన సమీప ప్రత్యర్ధి కురువెళ్ల కాంతారావుపై 51ఓట్ల తేడాతో విజయం సాధించారు. కోశాధికారిగా తల్లాడ రమేశ్ తన సమీప ప్రత్యర్ధి తూములూరి లక్ష్మీనర్సింహరావుపై 134ఓట్ల తేడాతో ఘనవిజయం సాధించారు. వీరితో పాటు మిర్చిశాఖ ప్రధాన కార్యదర్శిగా ఎడ్లపల్లి సతీశ్ తన సమీప ప్రత్యర్ధిపై 41 ఓట్ల మెజారిటీతో, సామిల్ శాఖ అధ్యక్ష కార్యదర్శులుగా చిత్తలూరి నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా బాసా మల్లికార్జున్ విజయం సాధించారు. చాంబర్ ఆఫ్ కామర్స్‌లో ప్రధానశాఖగా భావించే దిగుమతిశాఖ అధ్యక్షుడిగా మరోసారి దిరిశాల వెంకటే శ్వర్లు తన సమీప ప్రత్యర్ధిపై ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో విజయం సాధించారు.

తన సమీప ప్రత్యర్ధి వడ్డె నర్సింహారావుపై 16ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి పదవిని ముత్యం ఉప్పలరావు సొంతం చేసుకున్నారు. ముక్కోణపు పోటీలో ఉప్పలరావు ప్రత్యర్ధులపై ఘన విజయం సాధించారు. వీరితోపాటు ఈసీ సభ్యులుగా బండి సతీశ్, మల్లెల అప్పారావు, జంగిలి రమణ, సాదె శంకర్, సుధీర్ కుమార్, సారిక పాపారావు, సిరికొండ వెంకటేశ్వర్లు, మేడ లింగయ్య గెలుపొందారు.

**చాంబర్‌లో సంబరాలు..**

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకత కలిగిన సంఘంగా పేరున్న ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు హెూరాహెూరీగా జరిగాయి. పోలింగ్ ప్రక్రియ ఉదయం 8కు ప్రారంభమై మధ్యాహ్నం 2 గంటల వరకు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి, కోశాధ్యక్షులు, ఐదుగురు కార్యవర్గ సభ్యులతో పాటు దిగుమతి శాఖకు పోలింగ్ ప్రక్రియను పూర్తిచేశారు. దీంతో పాటు మిగిలిన 18 శాఖలకు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుంచి ఓట్లు లెక్కింపు ప్రారంభమైంది. చాంబర్ ఎన్నికల్లో అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి, కోశాధ్యక్షులు, ఐదుగురు కార్యవర్గ సభ్యులు, 19 శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యుల ఎన్నికలో భాగంగా ముందుగానే 15 శాఖలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలివున్న 77 పదవులకు 107 మంది వ్యాపారులు పోటీ పడ్డారు.

## కెసిఆర్‌ని ఎదుర్కొనే

# దమ్ము ఎవరికీ లేదు..

- కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు
- మునిగోడు ఎన్నికల్లో టీఆర్ఎస్ విజయం పట్ల విజయోత్సవ ర్యాలీ..



శామ్, నవంబర్06(కెరటం ప్రతినిధి)

సీఎం కెసిఆర్‌ని ఎదుర్కునే దమ్ము వేరే ఏ పార్టీకి లేదని కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర్రావు అన్నారు. మునుగోడులో జరిగిన ఉప ఎన్నికల్లో ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో బీఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించింది. పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో వనమా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ భారతదేశంలోనే తిరుగులేని నాయకులు కెసిఆర్ అని, ఆయన పరిపాలనకు మునిగోడు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపి బీఆర్ఎస్ అభ్యర్థికి పట్టం కట్టారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇదే విధంగా ప్రజలు కేసీఆర్ కు మద్దతిచ్చి, హ్యాట్రిక్ విజయం చేపడతారని వనమా అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేంద్ర రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు, జెడ్పీటీసీ సభ్యులు బరపాటి వాసుదేవ రావు, ఎంపీపీ మడివి సరస్వతి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబా బు, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మల్లెల శ్రీరామ్మూర్తి, పూసల విశ్వనాథం, భూక్య శంకర్, రవీందర్, మేదరమెట్ల వెంకటేశ్వర రావు, చింతా నాగరాజు, సర్పంచులు, ఉప సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబరాన్ని అంటిన

# విజయోత్సవ సంబరాలు

- చైర్ పర్సన్ ఇంట వైభవంగా వేడుకలు
- బాణసంచా కాల్చి సంబరాలు చేసిన చైర్పర్సన్ దంపతులు
- వేడుకల్లో పాల్గొన్న వార్డు కౌన్సిలర్లు, టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు
- ఇది సంక్షేమానికి వ్యాపారానికి మధ్య జరిగిన ఎన్నిక
- మునుగోడు ప్రజలు సీఎం కేసీఆర్ పాలనకే పట్టం కట్టారు
- కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి



శామ్, నవంబర్06(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి నివాసం వద్ద పండుగ వాతావరణాన్ని తలపించింది. మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ఆరో వార్డులో చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి నివాసంలో మునుగోడులో జరిగిన ఎలక్షన్స్ కౌంటింగ్ ఉదయం నుండి వారి నివాసంలో ఆసక్తిగా వీక్షిస్తూ కౌంటింగ్ పూర్తయిన అనంతరం విజయాన్ని ప్రకటించగానే కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద విజయోత్సవ సంబురాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి గెలిపించిన మునుగోడు ప్రజలకు చైర్పర్సన్ దంపతులు, కౌన్సిలర్లు, ఆరో వార్డు ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ మునుగోడు కౌంటింగ్ అంతాగా ఉదయం నుంచి సాగినప్పటికీ చివరికి కేసీఆర్ చేసిన అభివృద్ధి పథకాల ద్వారానే విజయాన్ని సాధించడం జరిగిందని, బిజెపి పార్టీకి వెన్నులో వణుకు పుట్టే విధంగా మునుగోడు ప్రజలు తీర్పు ఇచ్చారని వారన్నారు. ఈ కార్యక్రమంలో 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, కౌన్సిలర్లు పరమేష్ యాదవ్, లక్ష్మణ్, టిఆర్ఎస్ నాయకులు గౌస్, కాజా, సత్యనారాయణ, షరీఫ్, బాబ్, జానీ, అరుణ్, తిరుపతి, సుందర్, సందీప్, లక్కీ, మిల్కీ వార్డు ప్రజలు వాణి, లక్ష్మి, రాణి, భారతి, సత్యవతి, కోమిలి, వాసుకి, శిరీష, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.



### బీజేపీ పతనం మొదలైంది...

రుజువైందని అన్నారు. దేశంలోని ఎక్కడ లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్న గుజరాత్ గులాములు నేడు వాటికి అడ్డుకట్ట వేయాలని ఎన్నో కుట్రలు పన్నిన విఫలమయ్యాయని అన్నారు. తెలంగాణలో బిజెపి పని ఖతం అయిందన్నారు. ఎన్నికల మునుగోడు ప్రజలు సీఎం కేసీఆర్‌ని ఆశీర్వదిస్తూ బీఆర్ఎస్ పార్టీని స్వాగతిస్తున్నారని అన్నారు, రాబోవు ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని బిజెపి మాయమాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని మునుగోడు రుజువు చేసిందని తెలిపారు, దేశ రాజకీయాల్లో కూడా సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీ కచ్చితంగా ప్రధాన పోషించనున్నదని, ఇది దేశానికి తెలంగాణ ఒక దిక్సూచిగా నిలవనున్నదని స్పష్టం చేశారు, తెలంగాణలో కాంగ్రెస్ బిజెపిలకు స్థానం లేదని తెలంగాణలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని మరోసారి స్పష్టమైందని అన్నారు, ఈ విజయం ద్వారా ప్రజలకు సీఎం కేసీఆర్ నాయకత్వం పైన ఉన్న విశ్వాసానికి నిదర్శనం అని నిలిచిందని గత కొంతకాలంగా ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేసిన విమర్శలకు ప్రజలే ఓట్ల రూపంలో సమాధానం చెప్పారన్నారు, ఎవరని కుట్రలు, పన్నిన ఎప్పటికీ ధర్మం గెలుస్తుందని మునుగోడు ప్రజలు నిరూపించారని ఆయన తెలిపారు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషిచేసిన పార్టీ శ్రేణులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

అహంకారంతో ఉప ఎలక్షన్స్ కు కారకులైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఓటమి చెంపపెట్టు లాగా ఉన్నదని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ముందుగా ఊహించినట్లుగానే జరిగిందని ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పథకాలు మునుగోడు ప్రజలు అర్థం చేసుకొని అన్ని రకాలుగా లబ్ధి పొందుతున్న ప్రజలు టిఆర్ఎస్ ఘన విజయాన్ని చేకూర్చారని దిశా కమిటీ మెంబర్ మల్లెల ఉషారాణి న్యాయవాది కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. దేశ రాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రముఖ పాత్ర వహిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




### అక్రమ పద్ధతిలో ఇంటి నెంబర్లు, కరెంటు మీటర్లు

- సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి
- రెండు సంవత్సరాలుగా గ్రామసభ నోచుకోలే
- గ్రామ పంచాయతి పాలకమండలిని రద్దు చేయాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

శామ్, నవంబర్06(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామ పంచాయతీలో అక్రమ పద్ధతిలో ఇంటి నెంబర్లు,కరెంటు మీటర్లు పొందిన సర్పంచ్, ఉపసర్పంచ్, మాజీ సర్పంచ్ లపై, వారికి సహకరించిన పంచాయతీ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో వనమా వెంకటేశ్వరరావు గెలిచిన నాటి నుండి నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. గతంలో సర్వే నెంబర్ ఒకటిలో సుమారు 900 పైగా ఎకరాల్లో ప్రభుత్వ భూమి ఉండేదని,అందులో నుండి భూమి అక్రమించే క్రమంలో భాగంగా ఇంటి నిర్మాణాలు చేపట్టకుండానే అక్రమ పద్ధతిలో ఇంటి నెంబర్లు పొందారని వారికి పంచాయతీ అధికారులు పరోక్షంగా సహకరించారని ధ్వజమెత్తారు. అధికార పార్టీ షాడో ఎమ్మెల్యే అధికారులపై ఒత్తిడి తెచ్చి కరెంట్ కనెక్షన్ ఇప్పించారని దీన్ని వొదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే వనమాకు దమ్ముంటే నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ స్థలాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ,మండల అధ్యక్షులు కోళ్లపూడి ప్రవీణ్ కుమార్, జెట్టి ఆనందరావు, అసెంబ్లీ మహిళా కన్వీనర్ మల్లికా, కుమారి, అనిల్,వంగా రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎన్నికల్లో టీఆర్ఎస్ గెలుపు పట్ల

# జడ్పీ చైర్మన్ ఆధ్వర్యంలో సంబరాలు

**మధిర, నవంబర్06(కెరటం ప్రతినిధి)**

మునుగోడు లో జరిగిన ఉప ఎన్నికల ఫలితాల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం పట్ల మధిర లో పార్టీ శ్రేణులు ఘనంగా సంబురాలు నిర్వహించారు. పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద నుండి జడ్పీ చైర్మన్, పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో తెలంగాణ తల్లి సెంటర్ వద్దకు చేరుకొని అక్కడ టపాసులు కాల్చి స్వీట్స్ పంచుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన అన్ని ఎన్నికల్లో మెజారిటీగా ప్రజలు టిఆర్యస్ పార్టీనే ఆదరించారని, అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిన విషయం ప్రజల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల విశ్వాసం పెంచిందని తెలిపారు. అందుకు నిదర్శనంగా ప్రస్తుతం మునుగోడు ఎన్నికల ఫలితాల్లో టిఆర్ఎస్ అభ్యర్థిని అక్కడ ప్రజలు



గెలిపించి రాష్ట్ర ప్రజల మద్దతు ఎప్పుడు కేసీఆర్‌కే ఉంటుందని మరోసారి నిరూపించారన్నారు. ఈ ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలను ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన వారి ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు తిప్పికొట్టారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడూ తెరాస పార్టీ వెంటే ఉంటారని స్పష్టం చేశారు కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రాములవారి భూములను ఆదివాసీలకు కేటాయించాలి

**భద్రాచలం, కెరటం న్యూస్**

ఎటపాక మండల పరిధిలో పురుషోత్తపట్నం పంచాయితీ, దమ్మక్క గుడెం,ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వర్రావు అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ నేతృత్వంలో భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామివారి దేవస్థానం భూముల అన్యాక్రాంతాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తూ యస్.టి ఆన్స్ స్కూల్ వద్ద నుండి భద్రాచలం దేవస్థానం ఇవో కార్యాలయం వరకు ఆదివారం భారీ ర్యాలీ ప్రదర్శన ద్వారా దేవస్థానం అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ మాట్లాడుతూ.. గత కొన్ని దశబ్దాలుగా ఆదివాసీ ఏజన్సీ చట్టాలకి విరుద్దంగా వలస గిరిజనేతరులు దేవస్థానం అవినీతి అధికారుల అండ దండలతో పరిహారంకానీ, కౌలుకానీ చెల్లించకుండా ఆక్రమించుకుని అనుభవించడమేకాక, అధికార పార్టీ ప్రతినిధులు అక్రమ కట్టడాలకి పాల్పడుతూ వందల ఎకరాలు లక్షల కోట్ల క్రాయ విక్రయ వ్యాపారం




చేయడం, దేవస్థానం అభివృద్ధిపనులు కూడా జరగ కుండా దౌర్జన్యంగా అడ్డుకోవడం జరుగుతోంది. ఈ అక్రమాలకు అడ్డుకట్టావేయాలని 2008 నుండి దేవస్థానం భూముల పరిరక్షణ పోరాటం సాగిస్తున్నా మని వలస గిరిజనేతరులను దేవస్థానం భూముల నుండి కాళీ చేసి, పోలవరం నిర్వశితులకు, పునరావా సనికి, సాగుకు, అలానే మిగిలిన భూములను, స్థానికులకు నివాసనికి, వ్యవసాయానికి కేటాయిస్తూ ఆదివాసీ హక్కులకు అనుకూలంగా, దేవస్థానానికి ఆదాయం సమాకూర్చే విదంగా నిర్ణయం, విధానం చేపట్టకపోతే ఈ పోరాటం ఆగదని, రెండు రాష్ట్ర ప్రభుత్వాల ప్రభుత్వలు న్యాయం చేయని పక్షంలో భూములను ఆదివాసీలం స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎంఎస్పి అధ్యక్షులు ఉయిక శంకర్, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకాల సుధీర్, ఎ.యస్లా ఆర్ నాయకులు కుంజా అనిల్, జి.జి.పి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు వీసాల సంజీవరావు, భద్రాద్రి నియోజకవర్గ ఇంచార్జి ఉమ్మల దుర్గారెడ్డి సమన్వయకర్త మడివి నెహ్రూ, కూర నాగేశ్వర్రావు, బంగారు వెంకటేశ్వర్లు, సోడే నాగమణి, సూట్రూ వెనకటలక్ష్మి, కుర్సం రాజక్క ఉయిక సరోజినీ,అలానే వివిధ గ్రామాల ప్రజలు భారీగా పాల్గొన్నారు.




## విద్యుత్ మోటర్లు ధ్వంసం చేసిన దుండగులు



**మధిర కెరటం న్యూస్**

మధిర మండలం పరిధిలోని తొండల గోపవరం గ్రామపంచాయతీ పరిధికి చెందిన రైతుల యొక్క5 వ్యవసాయ విద్యుత్ మోటార్లను వైర్లను రాళ్లతో కొట్టడంతో పాటుగా స్టార్టర్లు పగలగొట్టి ఫీజులు పీకి పడేసి విద్యుత్ మోటార్లకు అంతరాయం కల్పించిన దోషులను శిక్షించాలని,విద్యుత్ మోటర్లు కరెంట్ వైర్లను,మోటార్ స్టార్టర్లను,ఫీజులను, ధ్వంసం చేసిరైతులను ఇబ్బందులకు గురిచేసిన గుర్తు తెలియని వ్యక్తులను పోలీస్ వారు, విద్యుత్ శాఖ వారు సంయుక్తంగా దోషులను కనిపెట్టి వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాధాకృష్ణ, మద్దాల ప్రభాకర్, ఓట్ల శంకర్రావు ,పల్లి కంటి వెల్సన్, సిరం శ్రీను, రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆర్యవైశ్య వన సమరాధన

**మధిర, నవంబర్06(కెరటం ప్రతినిధి)**

మధిర మండల ఆర్యవైశ్యుల వన సమరాధన ఆదివారం ఘనంగా నిర్వహించారు. మధిర తునికిపాడు రోడ్డులో గల అబ్బూరి వారి మామిడి తోటలో నిర్వహించిన ఆర్యవైశ్య వన సమారాధనకు ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో చేస్తున్న పూజలు వారి కుటుంబాల, వారి కోరికలు భగవంతుడు నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఆర్యవైశ్య ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## భారతి మాదిగకు ఘన నివాళి

**మధిర, నవంబర్06(కెరటం ప్రతినిధి)**

ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరురాలైన భారతి మాదిగ 3 వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో దండోరా ఉద్యమ విగ్రహం సెంటర్ నందు భారతి మాదిగకు ఘన నివాళి అర్పించారు. ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు కనకపుడి శ్రీను మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కూరపాటి సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమం పోరులో అసువులు బాసిన అమరుల త్యాగాలు వృధా కావని, ఎస్సీల వర్గీకరణ సాధన అమరులకు ఘనమైన నివాళులని, యావత్తు మాదిగ జాతి అంతిమ లక్ష్యం అని, వర్గీకరణ రణంలో నూతన నాయకత్వం భాగ స్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయబారపు రాజేష్, సిరిపురం ఎంఆర్పిఎస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ బాధితుల ఆశా జ్యోతి కొండయ్య

**మధిర, నవంబర్06(కెరటం ప్రతినిధి)**

ప్రపంచం ను పట్టి పీడిస్తున్న హెచ్ఐవి /ఎయిడ్స్ మహమ్మారి పై తన దైన శైలిలో అవగాహన పరుస్తూ హెచ్ఐవి /ఎయిడ్స్ బాధితుల కుటుంబంలకు నేనున్నానంటూ వివిధ దాతలచే నిత్య అవసరం సరుకులు బియ్యం, బట్టలు పంపిణి చేస్తూ వారి బాగోగులు చూస్తూ రెండు తెలుగు రాష్ట్రాలలో తీరిక సమయాలలో సెలవు దినాలలో సమాజహితం కోసం కృషి చేస్తున్న మధిర ఆశ మిత్ర లంకా కొండయ్య జీవితం పలువురుకు ఆదర్శం అని ప్రముఖ విద్యావేత్తలు సత్తి రెడ్డి, అంజనబాబు అన్నారు. ఆదివారం జరిగిన శ్రీ నిధి కళాశాల ఫ్రెషర్స్ డే సందర్బంగా రెడ్డి గార్డెన్‌లో కొండయ్యను పుష్పగుచ్చాలు దుస్సాలువాతో ఘనంగా సత్కారం చేసినారు. ఈ కార్యక్రమంలో అందరప్రదేశ్ ప్రజా నాట్య మండలి రాష్ట్ర మాజీ నాయుకులు వి.కొండల్ రావు, తెలంగాణ ధూమ్ ధామ్ కరీమ్ నగర్ కళాకారిణి స్వర్ణ, ప్రిన్సిపాల్ అనిల్ ,ప్రముఖులు పాల్గొని కొండయ్య సేవలు కొనియాడారు. తన సేవలు గుర్తించి సత్కారం చేసిన శ్రీ నిధి యాజమాన్యానికి కొండయ్య హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కొండయ్య విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం గురించి ఆశు గీతమ్ పాడి అలరించి ఎయిడ్స్ బారిన పడకుండా యువత ఏవిధంగా జాగ్రత్తలు తీసుకో వాలో వివరించారు.

# ఈ ఏడాది నుండి 'జీవన్ ప్రమాన్'

- సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సౌకర్యార్థం ఏర్పాటు
- డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించడం కోసం మార్గం సుగమం
- టీబీజీకేస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్



**శామ్, నవంబర్06(కెరటం ప్రతినిధి)**

విశ్రాంత ఉద్యోగుల సౌకర్యార్థం ఈ సంవత్సరం నుండి "జీవన్ ప్రమాన్" డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌గా సమర్పించడం కోసం మార్గం సుగమం చేయబడిందని, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే ఎంపికను ఇప్పుడు పొందపరచడం జరిగిందని వైస్ ప్రెసిడెంట్ టీబీజీకేస్ ఎం.డి రజాక్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విశ్రాంత ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఈ సంవత్సరం "నవంబర్ "నుండి విశ్రాంత ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికెట్లను సమీపంలోని ఏదైనా ఆదికృత " పౌర/ ఆధార్ సేవా కేంద్రాలలో/ బయోమెట్రిక్ ఆధారిత మీసేవ కేంద్రాలలో/ జీవన్ ప్రమాన్ చే అనుసంధానించబడిన బ్యాంకు బ్రాంచ్ లు మరియు పోస్ట్ ఆఫీస్ కేంద్రాలలో సంప్రదించి తమ వేలిముద్రలను బయోమెట్రిక్ పరికరం పై ఉంచడం ద్వారా సమర్పించవచ్చును,

విశ్రాంత ఉద్యోగుల "సి.ఎం.పి.ఎఫ్, పెన్షన్" మరియు "సి.పి.ఆర్.ఎం.ఎస్ లైఫ్ సర్టిఫికెట్ కోసం"జీవన్ ప్రమాన్" పోర్టల్ లో ఒకే మాధ్యమం ద్వారా విడివిడిగా ఈ సంవత్సరం "నవంబర్" 30 వ తేది వరకు సమర్పించడానికి సౌకర్యార్థం కల్పించబడుచున్నది, ఏదైనా ఆదికృత "పౌర/ ఆధార్ సేవా కేంద్రాలలో/ బయోమెట్రిక్ ఆధారిత మీసేవ కేంద్రాలలో/ జీవన్ ప్రమాన్ చే అనుసంధానించబడిన బ్యాంకు బ్రాంచ్ లు మరియు పోస్ట్ ఆఫీస్ కేంద్రాలలో సంప్రదించి తమ వేలిముద్రలను బయోమెట్రిక్ పరికరం పై ఉంచడం ద్వారాసమర్పించవచ్చును, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏమంటే సి.పి.ఆర్.ఎం.ఎస్, కోసం భార్యా భర్తలిద్దరూ విడివిడిగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి, సి.ఎం. పి.ఎఫ్,మరియు సి.పి.ఆర్.ఎం.ఎస్ కోసం సమర్పించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు వేరువేరు.

**జీవన్ ప్రమాన్ సమర్పించే విధానం**

- జీవన్ ప్రమాన్ మాధ్యమంలో సి.ఎం. పి.ఎఫ్, సెలెక్ట్ చేసుకుని, పెన్షన్ నెంబర్ ఎంటర్ చేసుకొని అలాగే ఎకౌంట్ నెంబర్ ఎంటర్ చేసి సబ్మిట్ చేయాలి.
- జీవన్ ప్రమాన్ మాధ్యమంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సెలెక్ట్ చేసుకొని "మెడికల్ కార్డు నెంబర్" ఎంటర్ చేసుకొని అలాగే ఎకౌంట్ నెంబర్ చేసి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.

# కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షుడు తుమ్మ విష్ణువర్ధన్**

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు తుమ్మ విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రావెళ్ల భవనంలో సిఐటియు మండల పదవ మహాసభ పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. తొలుత సిఐటియు జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైం దని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరా సిందన్నారు. కార్మికులకు అరకొరగా అందుతున్న సదుపాయాలను, అవకాశాలను నేడు నిర్వీర్యం చేసిందన్నారు. కేంద్రంలో మోడీ అధికారం చేపట్టిన తర్వాత నిరుద్యోగం విపరీతంగా పెరిగిపో యింద న్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నింటినీ బడా పెట్టుబడిదారులకు ధారా దత్తం చేస్తున్నారని ఫలితంగా కార్మికులు ఉద్యోగాలు కోల్పోయి కుటుంబ పోషణ గడవక బతుకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యల పట్ల సానుకూల వైఖరిని అనుసరించాలని ప్రతి కార్మికుడికి సమాన పనికి




సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కనుగుణంగా అమలు చేయాలని, హమాలీ కార్మికుల కు ప్రత్యేక హోదా ఏర్పాటు చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు, ఆశా వర్కర్లకు, గ్రామ దీపికలకు ప్రభుత్వ ప్రకటించిన జీవోల ప్రకారం వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 23వ తేదీన ఖమ్మంలో జరిగే సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 5న ఖమ్మం నగరంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా జరిగే భారీ బహిరంగ సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సిఐటియు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా పగిడికత్తుల నాగేశ్వరరావుతో పాటు మరో 19 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్య దర్శి కోటేశ్వరి పాల్గొని ప్రసంగించారు, ఈ మహా సభలో సిఐటియు నాయ కులు చెరుకు శ్రీను, చల్ల గుండ్ల నాగయ్య, మైసయ్య, సైదులు, వెంకట్, లచ్చ య్య, బుజ్జి, ఉమాదేవి, అప్పారావు, ఏసుబాబు, ధన లక్ష్మి, అనసూయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## ఎద్దుల బలప్రదర్శన పోటీలను ప్రారంభించిన సిపిఎం నాయకులు

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

కార్తీక పౌర్ణమి పండుగ సందర్భంగా మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో ఏర్పాటుచేసిన జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలను ఆదివారం సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రాయల వెంకటేశ్వర్లు, మండల నాయకులు రాసాల కనకయ్య, రాసాల నవీన్, టిఆర్ఎస్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, ఎంపీటీసీ జటంగి చంద్రమ్మ, జటంగి వెంకన్న, బోనగిరి కిరణ్, దండ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

**భద్రాచలం కెరటం న్యూస్**

భద్రాచల వాస్తవ్యులు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాజా శరత్ గారికి జరిగిన సన్మాన కార్యక్రమానికి గౌరవ శాసనసభ్యులు పొదెం వీరయ్య పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.అనంతరం జస్టిస్ కాజా శరత్ దంపతులను శాలువా తో సన్మానించరు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత వాసుడిగా ఇక్కడే చదువుకొని ఎంతో అత్యున్నతమైన పదని అలంక రించి ఈ ప్రాంతానికి పేరు తెచ్చే విధంగా హైకోర్టు న్యాయ మూర్తిగా ఈ ప్రాంతానికి రావడం ఈ ప్రాంత వాసులందరికీ కూడా ఎంతో గర్వకారణం మిమ్మలను చూసి యువత మార్గాన్ని నిర్దేశిం చుకుని యువత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్ టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసు సతీష్,చర్ల మండల కాంగ్రెస్ నాయకులు ఇందుల బుచ్చిబాబు సరేళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్, మహిళా కాంగ్రెస్ నాయకులు ఓంపోలు దేవకీ, తుమల రాణి, పుట్ట జానకి రాణి తదితరులు పాల్గొన్నారు.



## మధిర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

- పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్యం అందుబాటులో ఉండాలి
- మధిరలో రిత్విక్ ఆర్థో అండ్ జనరల్ హాస్పిటల్ ప్రారంభించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

**మధిర కెరటం న్యూస్**

మధిర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కోరారు. ఆదివారం నాడు మధిర పట్టణంలోని వైరా రోడ్డు నందు డా.మోదుగు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రిత్విక్ ఆర్థో %డ% జనరల్ హాస్పిటల్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య సేవలు అందు బాటులో ఉండాలని సూచించారు అనంతరం హాస్పిటల్ యాజమా న్యాన్ని అభినందించారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మొండి తోక లత, కమిషనర్ రమాదేవి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సతీష్, డాక్టర్ వెంకటేష్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మల్లాది వాసు, సిపిఎం నాయకులు వార్డు కౌన్సిలర్ కట్ట గాంధీ, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు అండగా నిలవాలి..

# టీఎన్జీఓస్ నేత నందగిరికి మంత్రి అభినందన

### టీఎన్జీఓస్ నేతల సమక్షంలో శాలువాతో ఘనంగా సత్కరించిన మంత్రి అజయ్





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అఫ్జల్ హసన్, ఆర్ వి ఎస్ సాగర్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నందగిరి శ్రీనుకి కేంద్ర సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎన్నికైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సంఘం జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా కోశాధికారి భాగం పవన్ కుమార్ దాసరి రవి, టౌన్ అధ్యక్షులు నాగుల మీరా, టౌన్ ఉపాధ్యక్షులు వై శ్రీనివాసరావు, ప్రసాద్ దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రజకుల హక్కుల

# సాధనే ధ్యేయం

### రజక సంఘం నాయకులు రేపాకుల రవి

**కూసుమంచి, కెరటం న్యూస్**

సమాజంలో రజకులు వెట్టి చాకిరి చేసుకుంటూ జీవనం కొనసాగుతు న్నారని రజకలు ఆర్థిక అభివృద్ధికై వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తానని నూతనంగా నియ మించిన ఖమ్మం నియోజక వర్గ యువజన కన్వీనర్ రేపాకుల రవి అన్నారు. తిరుమ లాయపాలెం మండలం పాపాయి గూడెం గ్రామానికి చెందిన రేపాకుల రవి ఖమ్మం నగరంలో ఇటీవల జరిగిన సమావేశంలో రజక సంగం నూతన కమిటీని ఎన్నుకోగా ఖమ్మం నగర యువజన విభాగం నుండి కన్వీనర్ గా రేపాకుల రవి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల తిరుమలాయపాలెం మండల రజక సంఘం నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాలను మాజీ కౌన్సిలర్ డిసిఎంఎస్ డైరెక్టర్ జక్కుల లక్ష్మయ్య జిల్లా కన్వీనర్ రేగళ్ల సీతారాములు రేగళ్ల కొండలు పత్రాలను అందించి శాలువతో సత్కరించారు సందర్భంగా నూతనంగా ఎన్నికైన రవి మాట్లాడుతూ రజకుల హక్కుల సాధన కోసం రజకులందరినీ ఐక్యంగా ఉండాలని కోరారు.

## పేద,మధ్య తరగతి ప్రజలకు వరం

# శ్రీరక్ష హాస్పిటల్

### నూతన ఆస్పత్రి భవన ప్రారంభోత్సవంలో మంత్రి అజయ్ ప్రశంస



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మంలోని శ్రీరక్ష హాస్పిటల్ గత 16సంవత్సరాలుగా పేద, మధ్య తరగతి ప్రజలకు అతితక్కువ ధరకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ నేడు హైదరాబాద్‌కు దీటుగా అధునాతన హంగులతో నూతన హాస్పిటల్ ప్రారంభించుకోవడం జిల్లా ప్రజలకు వరమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రశంసించారు. ఆదివారం ఖమ్మం నగరంలోని భవాని మెస్ దగ్గర, నెహ్రూ నగర్‌లో అధునాతన పరికరాలతో నిర్మించిన శ్రీరక్ష ఎమర్జెన్సీ, మల్టీ స్పెషాలిటీ, డయాలసిస్, యూరాలజీ హాస్పిటల్‌ను ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, తదితరులతో కలిసి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. శ్రీరక్ష హాస్పిటల్‌కు జిల్లాలో ఒక ప్రత్యేకత ఉందన్నారు. నిస్వార్ధమైన వైద్య సేవల్లో పేద, మధ్య తరగతి ప్రజల మనసు చూరగొన్నదని అన్నారు. ఇప్పుడు కొత్తగా జనరల్ మెడిసిన్, జనరల్, లాప్రోస్కోపిక్ సర్జరీ, క్రిటికల్ కేర్, ట్రామా, ఆర్థోపెడిక్స్, నెఫ్రాలజీ, డయాలసిస్, యూరాలజీ, కార్డియాలజీ, డయాబెటీస్, థైరాయిడ్ వైద్యసేవలు, గ్యాస్ట్రో ఎంటరాలజీ, క్యాన్సర్ విభాగం, రుమటాలజీ, న్యూరాలజీ, లైఫ్ స్టైల్ మెడిసిన్, తదితర హై అడ్వాన్స్‌డ్ వైద్య సేవలను ప్రారంభించుకుని శ్రీరక్ష హాస్పిటల్ తన ప్రత్యేకతను కలిగి ఉందన్నారు. రాబోవు కాలంలో మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజల ముంగిటకు ఆధునాతన హాస్పిటల్‌ను తీసుకొచ్చిన మేనేజ్‌మెంట్‌ను, డా.గోంగూర వెంకటేశ్వర్లు (డా.జీవీ)ని మంత్రి అభినందించారు. రాబోవు కాలంలోమరింతగా ప్రజలకు సేవలు అందించాలని మంత్రి ఆకాంక్షించారు. హాస్పిటల్ మేనేజ్‌మెంట్ తరపున డా.గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా వైద్య సేవల్లో శ్రీరక్ష హాస్పిటల్ అన్ని వర్గాల ప్రజలకు చేరువ అయిందన్నారు. హైదరాబాద్‌కు దీటుగా అన్ని రకాల వైద్య సేవలు ప్రారంభించుకున్నామని అన్నారు. తన ఆహ్వానాన్ని స్వీకరించి ప్రారంభోత్సవానికి విచ్చేసిన అందరికీ పేరుపేరునా డా.జీవీ తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డా. బొలికొండ శ్రీనివాసరావు, ఐఎంఏ అధ్మక్షులు డా.బి.కిషన్, ప్రధాన కార్యదర్శి డా.టి. సురేష్, ప్రముఖ వైద్యులు డా.యలమంచిలి రవీంద్రనాథ్, డా కూరపాటి ప్రదీప్‌కుమార్, డా.బోడెపూడి అజయ్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ, టీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్ బీజీ క్లెమెంట్, డాక్టర్ వెంకటేష్ గార్లపాటి, డాక్టర్ వసంత్, డాక్టర్ ఎంమానస, శ్రీరక్ష హాస్పిటల్ మేనేజర్ కేశరాజు వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

### ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించిన టీఎన్జీఓస్ అధ్యక్షులు అఫ్జల్ హసన్

శ్రీరక్ష హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా అతిథులు గా హాజరైన టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ చేతుల మీదుగా ఆపరేషన్ థియేటర్ ప్రారంభించారు. ప్రముఖుల రాకతో శ్రీరక్ష హాస్పిటల్ నూతన హాస్పిటల్ భవనం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి తేజ కుమార్ వేణుగోపాల్. డాక్టర్ కే సతీష్ నారాయణ చౌదరి, డాక్టర్ జి రాఘవేంద్ర శశి వర్ధన్, డాక్టర్ ఏడుకొండలు, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ కృష్ణారెడ్డి, ఉద్యోగ సంఘాల నుంచి రెవిన్యూ సంఘం జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, టీజీఓస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఖాజా మియా, టీఎన్జీఓస్ జిల్లా కార్యదర్శి ఆర్‌వీఎస్ సాగర్, కోశాధికారి భాగం పవన్ కుమార్ దాసరి రవి టీఎన్జీఓస్ టౌన్ అధ్యక్షులు నాగుల మీరా టౌన్ ఉపాధ్యక్షులు వై శ్రీనివాసరావు, ప్రసాద్ దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

